18వ వసంతంలోకి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

గురువారం | 27 ఫిబ్రవరి 2025 | పేజీలు 8

# శేష వాహనంపై శ్రీకాళహస్తీశ్వర స్వామి, అమ్మవార్లు గ్రామోత్సవం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర వారు శేష వాహనంపై కొలువు తీర్చి విశేష పూజలు నిర్వహించి ధూప

మిగతా 8లో



# వైభవోపేతంగా చక్రధారుడి చక్రస్నానం

**కల్యాణవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ముగింపు**

**బాదం, ఎండు ద్రాక్ష, నెమలి ఈకల మాలలతో శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాస మంగాపురం కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన బుధవారం ఉదయం చక్రస్నానం శాస్త్రోక్తంగా జరిగింది. అర్చకులు, అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున స్నానాలు ఆచరించారు. ఉత్సవాలలో భాగంగా ఉదయం 6.30 నుండి 7.30 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించారు. ఉదయం 9 నుండి 10 గంటల వరకు పుష్కరిణి ఎదురుగా శ్రీదేవి, భూదేవిసమేత కల్యాణ వేంకటేశ్వస్వామి వారికి, సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. అనంతరం ఉదయం 10 గంటలకు చక్రస్నానం ఘనంగా జరిగింది. ముందుగా కంకణ బట్టార్ నారాయణ ఆచార్యులు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారికి, సుదర్శన చక్రత్తాళ్వార్లకు

మిగతా 2లో





## దక్షిణ కైలాసంలో అంబరాన్నంటిన శివోత్సవం

వివరాలు 4లో

### స్క్రాప్ మాఫియాలపై చర్యలకు కదిలిన

# రాష్ట్ర, జిల్లా వాణిజ్య పన్నుల శాఖ


జిల్లా కేంద్రంలో.. స్క్రాప్ మాఫియా డెన్

- వాణిజ్య పనుల ఉన్నతాధికారుల దాడులను ముందే పసిగట్టిన మాఫియా
- అసలు సూత్రధారులు పరార్
- పిచుకపై బ్రహ్మాస్త్రం సబబేనా?
- ఫలితం శూన్యమే...!

**బినామీ డీలర్లపై దాడులు**




**చిత్తూరుజిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రాన్ని స్థావరంగా చేసుకుని స్క్రాప్ మాఫియా చేస్తున్న ఆగడాలను నేటి దినపత్రిక సూర్య ప్రచురించడంతో ఆ మాఫియా డాన్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి అంతేకాకుండా నేటి దినపత్రిక సూర్య ప్రచురించిన కథనంపై స్పందించిన రాష్ట్ర , జిల్లాస్థాయి వాణిజ్య పనుల శాఖ ఉన్నతాధికారుల ఈ స్క్రాప్ మాఫియాపై కన్ను ఎర్రజేసి దాడులను ముమ్మరం చేశారు. రాష్ట్ర ఉన్నతాధికారులు ఈస్క్రాప్ మాఫియా వ్యాపారులపై దాడులు నిర్వహిస్తారన్న విషయాన్ని ముందుగానే పసిగట్టిన మాఫియాలు గుట్టు చప్పుడు కాకుండా తమ స్థావరాలను జిల్లా కేంద్రం నుండి తమిళనాడు సరిహద్దు ప్రాంతాల్లోకి మార్చేశారని తెలియవచ్చింది. అసలు వాణిజ్య పన్నులశాఖ రాష్ట్ర, జిల్లా స్థాయి ఉన్నతాధికారులు దాడులు నిర్వహిస్తున్నారని పై స్థాయి నుండి జిల్లా స్థాయి నుండి గాని రాష్ట్రస్థాయి నుండి అదేశాఖలో కొందరు అవి నీతి సిబ్బంది ఈ మాఫియాడాన్లకు ముందస్తు సమాచారం ఇవ్వడంతో మాఫియా ముందుగానే పరారయ్యారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. వీరికి ఉప్పందించిన

మిగతా 2లో

### కపిలేశ్వరాలయంలో

# వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని కపిలేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి పర్వదినాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. భక్తులరద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా క్యూలైన్లు, చలువపందిళ్లు, పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. ఆలయంలో ఉదయం 6 గంటలకు సర్వదర్శనం ప్రారంభమైంది. పెద్దసంఖ్యలో భక్తులు కపిలేశ్వరస్వామి వారిని, శ్రీకామాక్షి అమ్మ వారిని దర్శించుకున్నారు.



**వేడుకగా భోగితేరు ఊరేగింపు...** బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం 7 గంటలకు భోగితేరు ఊరేగింపు వేడుకగా జరిగింది. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో రథోత్సవాన్ని కోలాహలంగా నిర్వహించారు. ఆత్మ రథికుడు. శరీరమే రథం. బుద్ధి సారథి. మనస్సు పగ్గం. ఇంద్రియాలే గుర్రాలు. విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూలశరీరం వేరని, సూక్ష్మ శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. ఆ తరువాత ఉదయం 11 నుండి మధ్యాహ్నం

మిగతా 8లో

## ఏరూరు గ్రామంలో మహాశివరాత్రి ఉత్సవాలు

**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని ఏరూరు గ్రామంలో కొలువై ఉన్న జ్ఞాన ప్రసూనాంభ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానంలో బుధవారం మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో చేవూరు నాగరాజు, మాధవి ఉభయదాతలుగా వ్యవహరించి స్వామీ, అమ్మవారికి కళ్యాణంను జరిపించారు.



ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు విరివిగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.తర్వాత మహా అన్నదానంను నిర్వహించారు.

## స్మశాన వాటికను సందర్శించిన జనసేన నాయకుడు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం కేపీ అగ్రహారం పంచాయతీ పరిధిలో ఉన్న జాండ్లపేట ఎస్టి కాలనీలో స్మశాన వాటికను గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ నియో జకవర్గ బాధ్యులు, ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్, స్టేట్ డైరెక్టర్, గ్రామాన్ని సందర్శించి స్మశాన వాటికను అభివృద్ధి చేయాల ని. సిసి రోడ్ నిర్మించాలని, కెపి అగ్రహారం సర్పంచి శేఖర్ రెడ్డి, నియో జకవర్గ మీడియా కోఆర్డినేటర్ చంద్రమౌళి, గ్రామస్తులు గుణశేఖర్, మురళి, గ్రామస్తులు పాల్గొన్నారు.



## పశు గ్రాసాల పెంపకంలో శిక్షణ

**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని గుమ్మలదిబ్బ, తమ్మినపట్నం, సమీప గ్రామ పంచాయతీ గ్రామాలైన తమ్మినపట్నం గ్రామ పంచాయతీ గ్రామాలలో అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక బాధ్య తలో భాగంగా అదానీ ఫౌండేషన్ ద్వారా కామధేను ప్రాజెక్ట్ చేపట్టారు. పశువుల యజమానులకు ఒక్కో పశువుల యజమానికి 25 అడుగుల 16 అడుగుల విస్తీర్ణంలో సూపర్ నేపియర్ గ్రాస్ సాగుపై క్షేత్ర శిక్షణ ఇచ్చారు.సూపర్ నేపియర్ గ్రాస్ యొక్క విత్తన గెనుపులను పశువుల యజమానులకు అందుబాటులో ఉంచారు. కృష్ణపట్నం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా బిందు సేద్యం శిక్షణతో పాటు ఫీల్డ్ లేవలింగ్ శిక్షణను లక్ష్యంగా పశువుల యజమానులకు అందిం చగా, అదానీ ఫౌండేషన్ పశువుల యజమానులకు సేంద్రియ ఎరువును అందించింది. ఈ రకమైన మద్దతుతో పశువుల యజమానులు చాలా సంతోషించారు. అదానీ ఫౌండేషన్ అగ్రికల్చర్ ఆఫీసర్ షేక్ షాహుల్ హమీద్, సీఈవో-కేఎఫ్‌పీసీఎల్ సీఈవో సీహెచ్ వెంకటేశ్వర్లు, కేఎఫ్‌పీసీఎల్ ట్రెజరర్ షేక్ షఫీ, కేఎఫ్‌పీసీఎల్ ట్రైనింగ్ ఎగ్జిక్యూటివ్ శ్రీ ఎన్.సాయినాథ్‌తో కలిసి సూపర్ నేపియర్ గ్రాస్ కల్టివేషన్ ఫీల్డ్ శిక్షణను నిర్వహించారు.




## వాడవాడల మహా శివరాత్రి వేడుకలు

### శివనామస్మరణ మార్మోగిన శివాలయాలు

**వాకాడు మేజర్‌న్యూస్:** వాకాడు మండలంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా బుధవారం వాడవాడల శివాలయాల్లో భక్తుల శివ నామస్మరణతో మారుమోగాయి. మండలం లోని జువ్వినట్టు, వాకాడు తిరుమూరు, పంట్రాం గం, వాలమేడు, తూపిలి, దుగరాజపట్నం, నెల్లిపూడి, వాకాడు గ్రామాల్లోని శివాలయాల్లో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు విశేష పూజలతో పాటు, స్వామి వారికి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. పంట్రంగం గ్రామంలోని వెలసి ఉన్న కామాక్షిదేవి సమేత పాండురంగ స్వామి దేవాలయంలోని ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు నిర్వహించారు. అదేవిధంగా జువ్వినట్టు శివాలయంలోని సురేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పురుషోత్తం రెడ్డి చంద్రారెడ్డి పర్యవేక్షణలో ఘనంగా శివరాత్రి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో తెలుగుదేశం పార్టీ నాయకులు దువ్వూరు మధు సూదన్ రెడ్డి, సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీపీ దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, పాపారెడ్డి పురుషోత్తంరెడ్డి, చంద్రారెడ్డి, చంద్ర భూషణ్ రెడ్డి, నూతనపాటి వెంకట రమణయ్య, అన్నమేటి బాలు, భక్తులు పాల్గొన్నారు.



## వైభవోపేతంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

**సత్యవేడు మేజర్‌న్యూస్:** నాగలాపురం మండలం సురుటుపల్లిలో సర్వమంగళ సమేత పల్లి కొండేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు బుధవారం వైభవోపేతంగా జరిగింది. సాయంత్రం ఒకటవ కాల పూజ ఉభయదరుగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొని స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేయ గురుక్కల్ ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలుకగా, ఈఓ లత ఆలయ మర్యాదలు చేసి ఘనంగా సత్కరించారు. ఆలయంలో స్వయంభు వెలసిన వాల్మీకేశ్వర స్వామికి, మరగదాంబిగా అమ్మవారికి, దాంపత్య దక్షిణామూర్తికి, శ్రీపల్లి కొండేశ్వర స్వామి వార్లకు ప్రత్యేక ప్రత్యేక అభిషేక పూజలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించి సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. గ్రామోత్సవంలో కోలాట భజనలు, ఆలయ మండపంలో చిన్నారుల భరతనాట్యం ప్రదర్శన భక్తులను ఆకట్టుకంటుంది.

## వైభవోపేతంగా చక్రధారుడి చక్రస్నానం



(మొదటిపేజీ తరువాయి)

స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. అనంతరం చక్రస్నానం జరిగింది. ఇందులో విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ముఖ ప్రక్షాళన, ధూప,దీప నైవేద్యం, ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, రాజోపచారం నిర్వహించారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. వీటిని శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో వైఖానస ఆగమోక్తంగా స్నపనం నిర్వహించారు. ఉపనిషత్తు మంత్రాలు, దశశాంతిమంత్రాలు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, విష్ణుసూక్తం వంటి పంచసూక్త మంత్రాలు, దివ్యప్రబంధంలోని అభిషేక సమయంలో అను సంధానం చేసే వేదాల ను టిటిడి వేదపారాయ ణ దారులు పారాయణం చేశారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో బాదం, ఎండు ద్రాక్ష, నెమలి ఈకలు, పవిత్రాలు, తులసి, ఉత్తమ జాతి పుష్ప మాలలను స్వామి, అమ్మవార్లకు అలంక రించారు. ఎవరైతే బ్రహ్మోత్సవాలలో పాలు పంచుకొంటారో వారు సమస్తపాప విముక్తులై, ధనధాన్య సమృద్ధితో తులతూగుతారు. ఈ కార్యక్ర మంలో చంద్రగిరి ఎంఎల్ఏ పులివర్తి నాని దంపతులు, ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, వైఖానస ఆగమ సలహాదారులు మోహన రంగా చార్యులు, సూపరింటెండెంట్ రమేష్, ఆలయ అర్చకులు బాలాజీ రంగా చార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధన శేఖర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## స్క్రాప్ మాఫియాలపై చర్యలకు కదిలిన రాష్ట్ర, జిల్లా వాణిజ్య పన్నుల శాఖ

(మొదటిపేజీ తరువాయి)

వారు ఎవరు అనే విషయం కూడా రాష్ట్ర, జిల్లాస్థాయి వాణిజ్య పన్నుల శాఖ అధికార యంత్రానికి తెలియక తల పట్టుకుంటున్నారని తెలిసింది. ఈ స్క్రాప్ మాఫియాకు ఇదే శాఖలో జిల్లా, రాష్ట్రస్థాయి కార్యాలయం నుండి కొంతమంది సహాయ సహకారాలు అందించి ఉంటే తప్పవారు ఈ దాడులను ముందుగా పసిగట్టే అవకాశమే లేద ని కూడా వార్త గానాలు వినిపిస్తోంది. ఈ శాఖ ఆధ్వర్యంలో దాడులు నిర్వహిస్తున్న అసలు సూత్రధారులు పట్టుబడలేదు అని తెలుస్తోంది. కేవలం చిన్నాచితకా స్థాయిలో స్క్రాప్ వ్యాపారాన్ని నిర్వహించిన ఒకే డీలర్ పై దాడులను నిర్వహించినట్లు తెలుస్తోంది అయితే ఆ డీలర్ తన వ్యాపారాన్ని గత ఆరు మాసాల క్రితమే మూటగట్టి వ్యాపారాన్ని మూసివేసి నట్లు తెలిసింది. ఏదో దాడులు నిర్వహించామా ఏదో రిపోర్టు రాశామా అన్న రీతిలో వాణిజ్య పనుల శాఖకు సంబంధించిన ఉన్నత స్థాయి అధికారులు ఉండిపోతున్నారన్న ఆరోపణలు కూడా గుప్పు మంటున్నాయి. జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి కొంతమంది అధికారులతో కూడా సత్సంబంధాలు కొనసాగించిన ఈ మాఫియా ప్రభుత్వం మారి నెలలు గడుస్తున్న గత ప్రభుత్వంలో ఇదే శాఖలో బాధ్యతలు స్వీకరించి రాష్ట్రస్థాయిలోని కొంతమంది అధికారుల ద్వారా మాఫియా ఉప్పందిస్తూ నేటికీ ఇదే ఈ శాఖలో పని చేస్తూ పరోక్షంగా సహకారం అందిస్తుంటే వీరి ఆగడాలను ఏ మేరకు అడ్డు కొని ప్రభుత్వా ఆదాయానికి పడుతున్న గండిని ఏ విధంగా పూడ్చ గలరని ఎదురు చూడవలసిన పరిస్థితి నెలకొంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. అంతేకాకుండా వైసిపికి చెందిన ఈ డాన్లు తాము అక్రమంగా సంపాదించినట్లు వస్తున్న కోట్ల రూపాయలను ఇతర రాష్ట్రాల్లో స్థిరాస్తుల కొనుగోలు చేసి బినామీ పేర్లతో పబ్బం గడుపుతూ నేటికీ స్క్రాప్ లోడ్లను ఒకే బిల్లుపై వందల టన్నులను తరలిస్తున్నట్లు తెలుస్తోంది. సూర్య కథనంపై స్పందించిన అధికారయంత్రాంగం వారిపై దాడులు నిర్వహించడం హర్షనీయమేనైనా వారు అనుకున్న స్థాయిలో దాడులను ముమ్మరం చేయలేకపోయారు అనే చెప్పవలసి వస్తోంది. దీంతో ఫలితం శూన్యంగా మారక తప్పదని కూడా అనిపి స్తోంది. స్క్రాప్ మాఫియా రాత్రి సమయాల్లో తరలిస్తున్న స్క్రాప్‌పై గట్టి నిగా పెట్టి డేగకళ్ళతో అడ్డుకుంటే తప్ప ఈ మాఫియాను అడ్డుకోలేరని తెలిసిన సంబంధిత రాష్ట్రస్థాయిలోని వాణిజ్య పన్నుల శాఖలోని చర్య లకు ఉపక్రమించిన అధికారులు అలా చేయకపోవడం వెనుక పలు అనుమానాలకు తావిస్తోంది చిన్నస్థాయి డీలర్లు ఆరోపణలు చేస్తున్నా రు. మాఫియాపై కన్నెర్ర చేసిన రాష్ట్ర, జిల్లాస్థాయి అధికార యంత్రా ంగం జిల్లా కేంద్రంలోని ప్రస్తుతం నడుస్తున్న స్క్రాఫ్ డీలర్ల స్థావరా లపై ఎందుకు దాడులు చేయలేకపోతున్నారు అని కూడా సందేహం కలగక మానదు. వైసిపికి చెందిన కొందరు బడ నాయకులు రాష్ట్ర స్థాయిలో గతంలో చేరిన ఈ శాఖలోని కొంతమంది అవినీతి అధి కారుల సహకారంతో నే కాకుండా జిల్లా స్థాయి కార్యాలయాల్లో నేటికీ ఈ మాఫియాకు అండదండలు అందిస్తున్నారని కూడా తెలుస్తోంది. ఇప్పటికైనా వాణిజ్య పనుల రాష్ట్రస్థాయి అధికార యంత్రాంగం ఈ దాడులను జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయిలో నిర్వహించి వీరి ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతోంది. వీటికి సంబంధించిన మరిన్ని కథనాలు నేటి దినపత్రిక సూర్య పాఠకుల ముందుకు తీసుకురానున్నది.

## శివయ్యకి ఘనంగా అభిషేకాలు



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఈరోజు మహా శివరాత్రి పండుగ సందర్భంగా తిరుపతిలోని నెహ్రూనగర్‌లో గల నాగాలమ్మ దేవాల యంలో వెలసి ఉన్న మహా శివునికి ఘనంగా అభిషేకాలు మరియు అలంకరణ పూజా కార్యక్రమం జరిగినది. ప్రకాష్ స్వామి ఆధ్వర్యంలో మొదటిగా గంగా నీరుతో అభిషేకము, పాలాభిషేకము, పేరుగుతో అభిషేకము,తేనె, చక్కర, పంచామృతంతో అభిషేకం, కొబ్బరినీళ్ళ, చెరుకు రసంతో అభిషేకం, గంధముతో అభిషేకము, విభూదితో అభిషేకము, చివరగా పన్నీరు అభిషేకంతో భక్తుల హర హర శంభో శంకర అనే నినాదలతో ఘనంగా అభిషేకాలు జరిగినవి. స్వామి వారికి పట్టు వస్త్రాలతో అలంకరణ చేసి పూలమాలు, పూలతో అలంకరించి నైవేద్యాలు నెయ్యి పొంగలి, పులిహోర, గుగ్గిళ్లు, పెసలు, గేనిసిగడ్డలు, బెల్లం, నేరీ కాయ, టెంకాయలతో నైవేద్యం సమర్పించి, భక్తులందరుకు అర్చనలు చేసి,హారతులతో వేద మంత్రా లతో ఘనంగా స్వామి వారికి పూజలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ధర్మకర్త మండలి పొనగంటి కుటుంబసభ్యులు, నెహ్రూ నగర్ భక్తులు పెద్దలు మహిళలు యువకులు పాల్గొని ఈ యొక్క మహా శివరాత్రి ఉత్సవమును ఘనంగా నిర్వహించడానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్క భక్తులనికి పేరుపేరునా పొన గంటి భాస్కర్ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



## సోమేశ్వరాలయంలో వైభవంగా రుద్రాభిషేకం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని త్యాగరాజ వీధిలో వెలసియున్న మీనాక్షిదేవి సమేత సోమేశ్వరస్వామి ఆలయం లో మహాశివరాత్రిని పురస్కరించుకుని బుధవారం తెల్లవారుజామున స్వామి, అమ్మవార్లకు పంచామృత అభిషేకం, రుద్రాభిషేకం పూజా కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కన్యకాపరమేశ్వరీ దేవి ఆలయ పాలక మండలి మాజీ అధ్యక్షులు, ఆర్యవైశ్య యువసేన సభ్యులు గాధంశెట్టి గిరిబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారు జామున 3.30 గంటలకు స్వామి వారికి పంచామృత అభిషేకం, రుద్రాభిషేకం నిర్వహించారు. గాధంశెట్టి గిరిబాబు గుప్తా మాట్లాడుతూ సర్వ జనులు సుఖంగా ఉండాలని, అతివృష్టి, అనావృష్టిలకు ఈప్రాంతం దూరంగా ఉండాలని ఆ పరమేశ్వరుడిని మొక్కుకున్నామన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలలో గాధంశెట్టి గిరిబాబు గుప్తా, శ్రీ మీనాక్షి సమేత సోమేశ్వర స్వామి ఆలయ అర్చకులు పుల్లయ్య, ప్రసాద్, గొల్ల సునీల్ కుమార్, భక్తులు పాల్గొన్నారు.



## వైభవంగా శివపార్వతుల కళ్యాణోత్సవం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న శివాలయాల్లో మహాశివరాత్రి సందర్భంగా బుధవారం ఆలయాల్లో కిటకిటలాడాయి. మండలంలో ఉన్న అన్నపూర్ణ సమేత సదాశివ స్వామి ఆలయం, జిల్లా విద్యా శిక్షణ సంస్థ ఉమామహేశ్వర ఆలయం, ఉమా సంగమేశ్వరాలయం, నగరం చెరువు వద్ద వెలిసిన శిష్టా సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయం కోటార వేడు గ్రామంలో వెలసిన అగస్తీశ్వర స్వామి సందర్భంగా ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు మధ్యాహ్నం ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాన్ని శివ పార్వతుల కళ్యాణోత్సవం బ్రహ్మశ్రీ కన్నేపల్లి అరుణ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో వైభవంగా వేద పండితులు మంత్రోచ్చారణ వైభవంగా కళ్యాణోత్సవ నిర్వహించారు. కళ్యాణోత్సవం నిర్వహించిన అనంతరం కళ్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం శివపార్వతులు నంది వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఊరేగింపు అనంతరం లింగోద్భావం అభిషేకం. ఉభయ దాతలు పాలపురెడ్డి శ్రీదేవి ప్రసాద్ రెడ్డి, గౌరీ సంతానం, రేణుక రవి, చంద్రకళ గోవింద స్వామి, రేవతి ప్రసాద్ రెడ్డి, మాధవి హరిప్రసాద్, దుర్గా నాగరాజు, అరుణ బాలాజీ యాదవ్, ఆలయాల్లో విద్యుత్ దీపాలు కని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కోదండపాణి మొదలియార్, ముఖ్య కార్యనిర్వక అధికారి బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షుడు ప్రసాద్ రాజు, ప్రసాద్ రెడ్డి, కార్యదర్శి రాజేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి సుబ్బరాయయాదవ్, కోశాధికారి కృష్ణ స్వామి రాజు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శాంతస్ఫూర్తి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని, అలాగే 144 ఏళ్లకు ఒక్కసారి వచ్చే అత్యంత పవిత్రమైన మహాకుంభమేళా చివరి రోజు సందర్భంగా శాంతస్ఫూర్తి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు లోకాచారి సురేష్ ఆధ్వర్యంలో స్థానిక కపిలతీర్థం నంది సర్కిల్ వద్ద 200మంది పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సురేష్ మాట్లా డుతూ మహాశివరాత్రి పర్వదినాన ఆ పరమేశ్వరుడి సంపూర్ణ కరుణాకటాక్షాలు మనపై ఉండాలని, భక్తిశ్రద్ధలతో అలాగే సకల సృష్టికి ఆహారాన్ని అందించే స్వామి అనుగ్రహంతో భక్తజనకోటికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి నెల అమావాస్య రోజున దాతల సహాయంతో గత రెండేళ్లుగా తమ ఫౌండేషన్ ద్వారా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కావున మనసున్న దాతలు వారికి తోచిన విరాళాన్ని అందజేయాలంటే 9000469989 నెంబర్‌కు ఫోన్‌పే ద్వారా కానీ,గూగుల్ పే ద్వారాగాని పంపవచ్చన్నారు. వివరాలకు పైనెంబరును సంప్రదించాలని సురేష్ కోరారు.




## మసీదుల కమిటీ అధ్యక్షుడుగా అబ్దుల్ రహీంఏకగ్రీవంగా ఎన్నిక

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు నియోజకవర్గం లోని వాకాడు జామియా మసీదు నందు గూడూరు నియోజకవర్గం లోని పలు మసీదుల అధ్యక్షులు సమావేశమై గూడూరు నియోజకవర్గ మసీదుల కమిటీ అధ్యక్షుడు (ముత్తవలి)గా గూడూరు పట్టణానికి చెందిన ఎండి అబ్దుల్ రహీమ్‌ను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. పలువురు మసీదుల కమిటీ సభ్యులు, పెద్దలు నూతనంగా ముత్తవలిగా ఎన్నికైన అబ్దుల్ రహీం ను మరియు ఇతర కమిటీ సభ్యులను అభినందించారు. నూతనంగా గూడూరు నియోజకవర్గ మసీదుల కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన అబ్దుల్ రహీం మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంలోని ముస్లింవ సమస్యలను, మౌజన్, ఇమామ్‌లు జతభత్యాలగూర్చి నియోజకవర్గంలోని మండల కేంద్రాల లో షాదీ మంజిల్‌ల నిర్మాణానికి, వాటి అభివృద్ధికి, ఖబరస్తాన్లు లేని చోట ఖబరస్థాన్ల ఏర్పాటుకు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ సమావేశం లో వైస్ ప్రెసిడెంట్‌గా కోట పట్టణానికి చెందిన మస్తాన్ భాష, జనరల్ సెక్రెటరీగా గూడూరుకు చెందిన జిలాని భాష, సెక్రటరీగా వాకాడుకు చెందిన అమీర్ భాష, జాయింట్ సెక్రటరీగా ఉడత వారి పాలెంకు చెందిన అమీరుద్దీన్, ట్రెజరర్‌గా సాయిబులపాలెంకు చెందిన జమీర్ భాయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు

### శైవ ఆలయాలకు పోటెత్తిన భక్తులు
### అన్నదానాలు, తీర్థప్రసాదాలు పంపిణీ

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చిట్టమూరు మండలంలోని శైవక్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. మండలంలోని యాకశిరి పాటిమిట్టలో కామాక్షీ సమేత నగరీశ్వరస్వామి, యాకశిరి తిప్పపై వెలసిన గౌరీ సమేత భూపతేశ్వర స్వామి, మల్లాంలోని కామాక్షి దేవి సమేత మార్కండేయస్వామి, చిట్టమూరు శివాలయం, మల్లాంలోని వళ్ళీ, దేవసేనా సమేత స్వయంభు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని కామాక్షీ సమేత కోమలేశ్వర స్వామి, పలు ఆలయాలలో భక్తి శ్రద్ధలతో పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆయా ఆలయ పరిసర ప్రాంతాలు శంభోశంకర, ఓం నమఃశ్శివాయ నామ స్మరణలతో మార్మోగాయి. యాకశిరి గౌరీ సమేత భూపతేశ్వర స్వామి కొండ జన సంద్రంగా మారింది. ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు ఆలయాలను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పలు ఆలయాల్లో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. భూపతేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాద్‌శర్మ సాముహిక అభిషేకాలు, అర్చనలు నిర్వహించగా,పలు ఆలయాలలో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు భజనలు, కోలాటాలు చేపట్టారు. యాకసిరి తిప్పపై 20 అడుగుల శివుని విగ్రహాన్ని దర్శించేందుకు భక్తులు క్యూ కట్టారు. మల్లాంలోని కామాక్షి దేవి సమేత మార్కండేశ్వరస్వామి క్షేత్రంలో స్వామి లింగాకృతి బ్రహ్మసూత్ర శివలింగంగా దర్శనమిస్తుండడంతో సకల పాపాలు తొలగిపోతాయన్న నమ్మకంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. త్రివేణిసంగమం నుండి సేకరించిన జలాలతో స్వామి వారి శాంతి కళ్యాణం అనంతరం అభిషేకించిన జలాలను కుంభ మేళాకు పోలేని భక్తులపై చల్లే కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు గూడలి సుధీర్ స్వామీజీ వేదమంత్రోచ్చారణలతో నిర్వహించారు. శివ పార్వతుల కళ్యాణోత్సవాలను కన్నుల పండువగా చేపట్టిన ఆయా ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు వసతులు ఏర్పాటు చేసి అన్నదానం, తీర్థ ప్రసాదాలను అందజేశారు.







## నిరాశ్రయులకు భోజనాల పంపిణీ

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని ఓం సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో బుధవారం కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతగా రుద్దరాజు కమలమ్మ సహాయ, సహకారాలతో వృద్ధులకు అల్పాహారంవిందు కార్యక్రమం నిర్వహించారు. రుద్దరాజు కమలమ్మ మాట్లాడుతూ అల్పాహార విందు కార్యక్రమం నిర్వహించడానికి ముఖ్య కారణం ఈ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులు నా తల్లిగా, నా తండ్రిగా భావించి వాళ్లకి ఒక పూట అయినా ఆకలి తీర్చాలని ఉద్దేశంతో ఈ అల్పాహార విందును ఏర్పాటు చేశామని. కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను చూసి నా వంతుగా ఈ ట్రస్ట్ ద్వారా చేయాలని ఉద్దేశంతో వారిని ఆశ్రయించానన్నారు. కృప సేవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు కటకం శ్రీనివాసులు మాట్లాడుతూ. ఈ అల్పాహార విందును ఏర్పాటు చేసిన దాత రుద్దరాజు కమలమ్మ, వారి కుటుంబ సభ్యులకు మా ట్రస్ట్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు అని అలాగే మా కృప సేవ చారిటబుల్ ట్రస్ట్‌కు సహాయ, సహకారాలు అందిస్తున్న దాతలకు పేరు, పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధోనిపర్తి దామోదర్ రావు, అత్తిమంజరి గోపాల్, పేయ్యల రమణయ్య, చవల సురేంద్ర బాబు, ఓంసాయిరాం చారిటీస్ నిర్వాహరాలు కళ్యాణి పాల్గొన్నారు.

### సంక్రాంతికి వస్తున్నాం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్, సూపర్ సీరియల్

## ఛాంపియన్షిప్, లక్ష్మీ నివాసం ప్రారంభం

### బ్యాక్ టు బ్యాక్ ఎంటర్టైన్మెంట్
### మార్చి 1 నుంచి 3 వరకు మీ జీ తెలుగులో

**తిరుపతి, మేజర్‌న్యూస్:** వరుస సూపర్హిట్ సినిమాలు, సరికొత్త కాన్సెప్టతో ఫిక్షన్, నాన్ఫిక్షన్ షోలతో అలరిస్తున్న జీ తెలుగు మరో త్రిపుల్ బొనాంజా ఎంటర్టైన్మెంట్తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ ఏడాది సంక్రాంతి బ్లాక్బస్టర్గా నిలిచిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాని వరల్డ్ టెలివిజ్ ప్రీమియర్గా ప్రసారం చేసేందుకు సిద్ధమైంది. జీ తెలుగు 16 సీరియల్స్ పోటీపడే సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్, మధ్యతరగతి కుటుంబ కథతో ప్రేక్షకులను ఆకట్టకునేలా రూపొందుతున్న లక్ష్మీ నివాసం సీరియల్ని ప్రారంభించనుంది. సంక్రాంతికి వస్తున్నాం మార్చి 1(శనివారం)న సాయంత్రం 6 గంటలకు, నటులు శ్రీకాంత్, రోజా,రాశి, డైరెక్టర్ అనిల్ రావిపూడి అతిథులుగా హాజరైన సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్ గ్రాండ్‌లాంచ్ మార్చి 2 (ఆదివారం) సాయంత్రం 6 గంటలకు, ప్రేమ, బాధ్యత, బంధాలే ప్రధానంగా సాగే సరికొత్త సీరియల్ లక్ష్మీ నివాసం ప్రారంభం మార్చి 3(సోమవారం) రాత్రి 7 గంటలకు.. మీ జీ తెలుగులో. విక్టరీ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రల్లో నటించిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా జీ తెలుగు వేదికగా బుల్లితెర ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే కథాంశంతో అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ సినిమా బాక్సాఫీస్ హిట్ గా నిలిచింది. ఈ శనివారం సాయంత్రం 6 గంటలకు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ప్రసారం కానుంది. జీ తెలుగు ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న నాన్-ఫిక్షన్ షోలలో ఒకటైన సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్ ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభం కానుంది. ఈ లాంచ్ ఎపిసోడ్కి ప్రముఖ నటులు శ్రీకాంత్, రోజా, రాశి, డైరెక్టర్ అనిల్ రావిపూడి, సంక్రాంతికి వస్తున్నాం ఫేమ్ బుల్లిరాజు అతిథులుగా హాజరై మరింత వినోదాన్ని అందించనున్నారు. యాంకర్ రవి, అషురెడ్డి వ్యాఖ్యాతలుగా వ్యవహరించనున్న ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభమై ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రసారమవుతుంది. అంతే కాదు, ఆసక్తికరమైన మలుపుల తో సాగే సీరియల్తో ఆకట్టు కుంటున్న జీ తెలుగు మరో అద్భుతమైన కథతో రూపొందుతున్న లక్ష్మీనివాసం సీరియల్ని ప్రారంభించబోతోంది. సాధా రణ మధ్యతరగతికి చెందిన లక్ష్మి, శ్రీనివాస్‌ల ప్రేమకథ ఆధారంగా ఈ సీరియల్ తెరకెక్కుతోంది. ఈ అందమైన కుటుంబ ప్రయాణం గురించి మరింత తెలుసుకోవాలంటే మార్చి 3 సోమవారం నుంచి ప్రతిరోజూ రాత్రి 7 గంటలకు జీ తెలుగులో ప్రసారమయ్యే లక్ష్మీ నివాసం సీరియల్ మిస్కాకుండా చూసేయండి.



# దక్షిణ కైలాసంలో అంబరాన్నంటిన శివోత్సవం

**- భక్తులతో క్రిక్కిరిసిన శివయ్య సన్నిధి**
**- శివనామస్మరణలతో మార్మోగిన శ్రీకాళహస్తి**





దక్షిణ కైలాసమైన శ్రీకాళహస్తి మహా శివరాత్రి పర్వదినాన భక్తుల శివనామ స్మరణలతో మార్మోగింది. ఎటు చూసినా భక్తులు శివనామ స్మరణలు, స్వామి అమ్మవార్ల పుర విహారాలు, భజనలు, కోలాటాలు, దూర్జటి కళావేదికపై నర్తకిమణుల నాట్య నీరాజనం, శివయ్య పాదాల చెంత ప్రవహించే స్వర్ణముఖి లో పుణ్య స్నానాలు, పితృ దేవతలకు తర్పణలు, జంగమ దేవరులు శంక నాదం, భక్తవల్ల భుదు వాయులింగేశ్వరుని దర్శనం కోసం తరలి వచ్చిన భక్త జనం తో పుర వీధులు పోటెత్తాయి. మహాశివరాత్రిని పురస్కరించుకుని బుధవారం ముక్కంటి భక్తులకు నిజరూప ధర్శనం ఇచ్చారు.



మహాశివరాత్రి వేళ స్వామి అమ్మవార్లకు ఉదయం ప్రథమ, ద్వితీయ కాలాభిషేకాలతో పాటు వృశ్చికాల అభిషేకం నిర్వహించారు. సాయంత్రం ప్రదోషకాలాభిషేకం నిర్వహించారు. పండగ వేళ ప్రత్యేకంగా నవ అభిషేకాలు నిర్వహించారు. వేకు జామున రెండు గంటలకే మంగళ వాయిద్యాలు మేళతాళాలతో ఆలయ అర్చక స్వాములు స్వామి అమ్మ వార్లను సుప్రభాత సేవతో మేల్కొలిపారు. గోపూజ అనంతరం పవిత్ర స్నానం చేసిన గోవు స్వామి అమ్మవార్లను మొదటగా దర్శించుకుంది. స్వామి అమ్మ వార్ల సుప్రభాత సేవ అనంతరం మూడు గంటల నుంచి భక్తులకు దర్శనానికి అనుమతించారు 5 గంటలు నుంచి 10:30 మధ్య స్వామి అమ్మవార్లకు శాస్త్రోక్తంగా అభిషేకాలు నిర్వహించారు. రుద్రాభిషేకంతో పాటు క్షీరాభిషేకం, పచ్చ కర్పూర అభిషేకం, పంచామృత అభిషేకం నిర్వహించారు. శ్రీ జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. సామాన్య భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్ లను ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఆలయ అధికారులు, పోలీస్ అధికారులు చర్యలు చేపట్టారు. ఆలయంలో మహాలఘు దర్శనం ఏర్పాటు చేశారు. క్యూలైన్ల వద్ద భక్తులకు పాలు బిస్కెట్లు అందజేశారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, కలెక్టర్ వెంకటేశ్వర్, ఆలయ ఈఓ బాపిరెడ్డి, ఆర్డీఓ బానుప్రకాష్ రెడ్డి, ఎస్పీ డి ఎస్పీ, లు భక్తుల క్రమభద్దికరణ, భద్రతా చర్యలు, భక్తుల సౌకర్యాల కల్పన చేపట్టారు. సినీ ప్రముఖులు. రాజకీ య నాయకులు. ఇతర ప్రాంతాల భక్తులు. శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు. స్వామి అమ్మవార్లను దర్శించుకుని తన్మయం పొందారు. తిరుపతి జిల్లా జిల్లా కలెక్టర్. ఎస్పీ వారి సిబ్బందితో భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా జాగ్రత్త తీసుకొని ప్రతినిత్యం ఏర్పాటు పరిశీలించారు.

**- శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్**



# భక్తి శ్రద్దలతో మహా శివరాత్రి వేడుకలు

**- అరతల జలకంఠేశ్వర ఆలయంలో పోటెత్తిన భక్తజనం - కిక్కిరిసిన శైవ క్షేత్రాలు**

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** మహా శివరాత్రి పండుగ సందర్భంగా నగరంలోని పలు శైవ క్షేత్రాలలో భక్తులతో కిటకిటలాడాయి. బుధవారం చిత్తూరు రూరల్ మండలం, పాలూరు పంచాయతీ పరిధిలోని అరతల కృష్ణాపురం గ్రామం నందు గల శ్రీ శ్రీ శ్రీ ప్రసన్న పార్వతీ సమేత శ్రీ జలకన్టేశ్వర స్వామి ఆలయంలో పాలూరు సర్పంచ్ కుమారుడు, వైసిపి నేత రామ్మోహన్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో శివకోటి



కార్యక్రమంతో పాటు, అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఇదిలా ఉండగా స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు స్వామివారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్, ఆలయ అర్చకులు సుదర్శన్ మీడియాతో మాట్లాడుతూ, 300 సంవత్సరాల క్రితం పల్లవ రాజుల కాలంలో నిర్మించిన అతి పురాతనమైన ఈ దేవాలయం శిధిలావస్థకు చేరుకుందన్నారు. ఈ నేపథ్యంలో తాను ప్రత్యేక శ్రద్ధను వహించి పరిసర గ్రామ ప్రజల సహాయ సహకారంతో గత పది సంవత్సరాల క్రితం శిథిలావస్థలో ఉన్న ఈ దేవాలయాన్ని జీర్ణోత్తరన చేశామన్నారు. నాటి నుండి నేటి వరకు క్రమం తప్పకుండా స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి పండుగను అత్యంత వేడుకగా నిర్వహించడం జరుగుతుందన్నారు. రానున్న రోజులలో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని రామ్మోహన్ స్పష్టం చేశారు. నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వామివారి దర్శనార్థం గ్రామ పరిసర ప్రజలతోపాటు, తమిళనాడు ఇతర రాష్ట్రాల ప్రజలు సైతం స్వామి వారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు అందుకుని స్వామి కృపకు పాత్రులవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శివరాత్రి ఉత్సవ నిర్వహక కమిటీ సభ్యులు నాగరాజు నాగరాజు, దామోదర్, రవి, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## పరమేశ్వరుని దర్శించుకున్న ఎమ్మెల్యే విజయశ్రీ కుటుంబం

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** పట్టంలో వెలసి ఉన్న శ్రీ గంగాపార్వతి సామెత శ్రీ నాగేశ్వర స్వామిని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ దంపతులు దర్శించి పూజలు చేశారు. ఆమెతో పాటు ఆమె తండ్రి మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం దంపతులు స్వామి వారిని దర్శించికొని పూజలు చేశారు. వీరికి ఆలయం వద్ద ఉత్సవ కమిటీ ప్రధాన సభ్యులు ముప్పాళ్ల శ్రీహరి రెడ్డి, మాజీ చెంగాళమ్మ ఆలయం చైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వర రెడ్డి స్వాగతం పలికారు, అనంతరం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులందరితో కలిసి వెళ్లి పరమశివుని దర్శించి పూజలు చేశారు. అనంతరం వారికి ఆలయ మర్యాదలు అందజేసి వేదపండితులు ఆశీర్వాదాలు అందించారు. మహా శివరాత్రి సందర్భముగా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నప్రసాదాలు పంపిణి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, నెలవల సుబ్రహ్మణ్యం చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమె భర్త పార్థసారధి, టిడిపి నాయకులు తిరుమూరు సుధాకర్ రెడ్డి, ఆకుతోట రమేష్, ఎ.జి. కిషోర్, కట్టబోయిన వెంకటేష్ యాదవ్, పచ్చవ మాధవ నాయుడు, కొమరంజేరి శ్రీధర్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## అర్ధనారీశ్వర స్వామి సేవలో మాజీ చైర్మన్ అంజూరు తారక



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** మహాశివ రాత్రి సందర్భంగా బైపాస్ రోడ్ లో వెలసిన అర్ధనారీశ్వర స్వామిని శ్రీకాళ హస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పగడాల రాజు,వేలూరు రమేష్,ముని కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం దేవస్థానం నుంచి ఎమ్మెల్యే చే శివలయాలకు పట్టువస్త్రాలు సమర్పణ

**ఐరాల, మేజర్ న్యూస్ :** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ప్రధాన ఆలయం నుంచి పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ ,ఆలయ ఈవో కె పెంచల కిషోర్ లు చేతులు మీదగా బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బంగారుపాళ్యం మండలంలోని మోగిలిలో స్వయంభుగా వెలసిన మోగిలీశ్వర్ ఆలయం,ఐరాల మండలం కుల్లంపల్లి లో వెలసిన భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి వారి కి,తవణంపల్లి మండలంలోని శ్రీ కాళీ బైరేశ్వరా స్వామి వారి తదితర ఆలయాలకు స్వామివారి పట్టువస్త్రాలు సమర్పించారు.





## కళ్యాణవేంకటేశ్వర స్వామివారి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాని దంపతులు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయం పుష్కరిణి అభిముఖంగా స్వామి, అమ్మవార్లకు బుధవారం స్నపన తిరుమంజనం (పవిత్రస్నానం) శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని దంపతులు పూజలో పాల్గొన్నారు. ఉదయం 9.00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రధాన కంకణభట్టర్ నారాయణ ఆచార్యులు ఆధ్వర్యంలో ఈ విశేష ఉత్సవం నిర్వహించారు. ఇందులో ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, నవకలశాభిషేకం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం,ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం చేపట్టారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, పెరుగు,తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. ఈ సందర్భంగా తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతి మంత్రములు, దివ్యప్రభంధములోని అభిషేక సమయంలో అనుసంధానము చేసే పాశురాలను అర్చకులు పఠించారు. ఆలయ పుష్కరణలో నిర్వహించిన చక్రస్నానంలో ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

### హర హర మహాదేవ శంభో శంకరా...

# మార్మోగిన శైవ క్షేత్రాలు

**– శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆది మధ్యాంత రహితుడు, సృష్టి స్థితి లయకారకుడు ఆ పరమేశ్వరుడు. భక్తితో కొలిచినంతనే కోరిన వరములిచ్చే భక్తసులభుడు ఆ సర్వేస్వరుడు. అభిషేకప్రి యుడైన మహాదేవుడు లింగరూపంలో ఉద్భవించిన పర్వదినమే మహాశివరాత్రి. ఈ పండుగ కోసం తిరుపతి ఉమ్మడి జిల్లాలోని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. బుధవారం వేకువజాము నుంచే అన్ని ఆలయాల్లో అభిషేకాలు, అర్చనలకు ఏర్పాట్లు చేశారు మంగళవారం అర్ధరాత్రి నుంచే లింగోద్భవ అభిషేకాలు జరిగాయి. శివరాత్రి రోజున హరనామస్మరణ, బిల్వార్చన, రుద్రాభిషేకంతో పాటు భక్తులు ఉపవాస దీక్షను ఆచరించారు. సముద్ర, నదీ స్నానాలు చేశారు. రాత్రి జాగారం చేస్తూ పురాణ పఠనం, శివనామ జపం చేశారు. కాగా తిరుపతి ఉమ్మడి జిల్లాలోని పలు ప్రముఖ ఆలయాల్లో ఇప్పటికే శివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.



**శివాలయాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు : ఎస్పీ**

మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలోని శివాలయాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశామని ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాలు, రదోత్సవాలు, మాట్లు, తీర ప్రాంతాల వద్ద భద్రత కట్టుదిట్టం చేశామని, దొంగతనాలు, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చర్యలు చేపట్టామన్నారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో ఆలయాలను సందర్శించుకోవాలని, నిర్దేశిత ప్రాంతాల్లోనే వాహనాలు పార్కింగ్ చేయాలని సూచించారు.

## శ్రీ ఉగ్ర ప్రత్యంగిరా కాళిపీఠంలో చండీ హోమం

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** తొండవాడ పంచాయతీలో ప్రతిష్ఠించబడి ఉన్నశ్రీ ఉగ్ర ప్రత్యంగిరా కాళిపీఠం వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం శ్రీ ఉగ్రప్రత్యంగిరాకాళి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు కట్టి బంగారం ఆభరణాలు, సువాసనలు గొలిపేపుష్పాలతో అలంకరించి, ధూప, దీప,నైవేద్య,కర్పూరహారతులుఇచ్చి, ప్రాతఃకాలార్చన నిర్వహించిరి. అనంతరం పూజారి సూరి ఆధ్వర్యంలో వేద పండితులు జి.సీతారామ శర్మ బృందం వారిచేచండీ హోమం, హనుమ గాయత్రి హోమం, మహా పూర్ణాహుతి, కలశో ద్వాసన, సహస్ర శంఖాషేకం అలంకారం నిర్వహించి, అర్చన, నైవేద్యం, హార తి ఇచ్చి భక్తులకు దర్శన ఏర్పాట్లు. గావించిరి. అనంతరం సాయం త్రం శ్రీ ప్రత్యంగిరా సహస్రనామ అర్చన గావించి,నైవేద్యం హారతి ఇచ్చి, పూజారి శివశంకర్ ప్రసాద్ , వడ్డీ కాసుల రామమూర్తి నాయు డు తీర్థ ప్రసాదాలను పంపిణి చేసారు. ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా ఇ.మధుసూధనరెడ్డి, తూపల్లి భరణికుమార్, కె.చెంచు లక్ష్మి, సుబ్రహ్మణ్యం, కే.పద్మావతి, భాస్కర్ రాజు, మస్తాన్ నాయుడు, వెంకటాద్రి నాయుడు, ఎం. శేఖర్, అతిరాల మోహన్, ఎం.సాయి దేవాన్స్, రాయ వెంకట సంపత్ కుమార్ రెడ్డి, రాయ వెంకట చైతన్య, విజయ మోహన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, రెడ్డిశేఖర్, వీరితోపాటు లింగాల వెంకటరెడ్డి కుమారులు పాల్గొన్నారు.



## నేలపట్టు పక్షుల కేంద్రం పర్యాటకులకు అందమైన ప్రదేశం

**సౌత్ సెంట్రల్ డిఆర్ఎం నరేంద్ర ఎ పాటిల్**

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** విదేశీ పక్షుల నేలపట్టు పక్షుల కేంద్రం ఓ అందమైన ప్రదేశం అని విజయవాడకు చెందిన సౌత్ సెంట్రల్ డి ఆర్ ఎం నరేంద్ర ఏ పాటిల్ అన్నారు. ఆయన బుధవారం నేలపట్టు పక్షుల కేంద్రాన్ని సందర్శించారు. చెరువులో విడిది చేసి ఉన్న పలు రకాల పక్షులను ఆయన తన కెమెరాలో బంధించారు. ఎక్కడో వేల మైళ్ళ దూరం నుండి ఇక్కడ చేరి పొదిగి వాటి పిల్లలతో తిరిగి వెళ్లడం మహా అద్భుతమని అన్నారు. పర్యాటక కేంద్రంలో ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణం, ఉందని తన అభిప్రాయాన్ని వెల్లడించారు. లోపల ఉన్న అన్నింటిని పరిశీలించారు. రాబోవు రోజుల్లో ఈ పక్షుల కేంద్రానికి ఎంతో గుర్తింపు కూడా వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సీనియర్ డీన్ కృష్ణ, ఏ డి ఇ ఎన్,గూడూరు రైల్వే ఎస్సై లీలా కృష్ణ స్థానిక పోలీసులు పాల్గొన్నారు.





## ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు వేగవంతం

**కార్వేటినగరం. మేజర్ న్యూస్:** మార్చి 01 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా జీడి నెల్లూరు మండలంలో పెన్షన్లు పంపిణీ నేపథ్యంలో బుధవారం జీడి నెల్లూరు హరిజన వాడ, రామానాయుడు పల్లిలో సభావేదిక, హెలిప్యాడ్ వద్ద ముమ్మరంగా జరుగుతున్న పనులను పరిశీలించి అధికారులకు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు మరియు రాష్ట్ర ప్రభుత్వం విప్ విఎం థామస్ జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరితో కలసి పరిశీలించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ ఏర్పాట్లు పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా జాయింట్ కలెక్టర్, పిఆర్ఎస్ ఈ చంద్రశేఖర్ రెడ్డి, డిఆర్ డిఏపిడి శ్రీదేవి, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఈ ఇస్మాయిల్, సంబంధిత అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి జనసేన పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుమలలో క్షేత్రపాలకుడికి వేడుకగా అభిషేకం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని గోగర్భం సమీపంలో గల రుద్రుని రూపమైన క్షేత్రపాలకుడికి బుధవారం వేడుకగా అభిషేకం జరిగింది. తిరుమల క్షేత్రానికి పాలకునిగా ఉన్న రుద్రునికి మహాశివరాత్రి సందర్భంగా ప్రతి ఏటా అభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయం నుండి ఆలయ మర్యాదలతో అధికారులు, అర్చకులు క్షేత్రపాలక శిల వద్దకు చేరుకున్నారు. పాలు, పెరుగు, చందనం, పన్నీరు, కొబ్బరినీళ్లు తదితర ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. ఆ తర్వాత నైవేద్యం సమర్పించారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ పారు పత్తేదార్ హిమ్మత్ గిరి, ఆర్జితం ఇన్ స్పెక్టర్ పార్థ సారథి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## సీఎం పర్యటనను విజయవంతం చేయాలి-ప్రభుత్వ విప్ థామస్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్చి ఒకటిన గంగాధర నెల్లూరు నియోజకవర్గం లోని గంగాధర నెల్లూరు మండలంలో పర్యటిస్తున్న సందర్భంగా పర్యటనను విజయ వంతం చేయాలని ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ బుధవారం కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మార్చి 1న పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఎస్సీ కాలనీలో ఒక రికి, బీసీ కాలనీలో ఒకరికి సీఎం చేతుల మీదుగా పెన్షన్ల పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. అందుకు సంబంధించిన వివరాలను పొందుపరుస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సంబంధించి జరిగిన అభివృద్ధి పై రాష్ట్ర ముఖ్యమంత్రి కి వివరించడానికి స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తారన్నారు. నిరుపేదలైన నిరుద్యోగులైన యువకులకు నియోజకవర్గం తరఫున పది ఆటోలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పంపిణీ చేస్తారన్నారు. అదేవిధంగా నిరుపేదలైన వికలాంగులకు పదిమందికి ట్రై సైకిళ్లు లను, పది మంది బాగా చదువుకున్న నిరుద్యోగులకు 10 లాప్టాప్‌లను సీఎం చేతులు మీదుగా నియోజకవర్గ తరఫున పంపిణీ చేయడానికి ప్రణాళికలు తయారుచేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గంగాధర నెల్లూరు మండలంలోని ఎస్టి కాలనీలలో రెండు పూరిండ్లు దగ్ధం కావడంతో, ఆదుకోవడానికి ఒక్కొక్కరికి 1.30 లక్షలతో తమ సొంత నిధులను వెచ్చించి సీఎం చేతుల మీదుగా వారికి అందజేయనున్నట్లు తెలిపారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంనకుపరిశ్రమ తేవడానికి సీఎం దృష్టికి తీసుకువెళ్ల నున్నట్లుఎమ్మెల్యే తెలిపారు. సీఎం పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను తనతో పాటుజిల్లా కలెక్టర్ అధికారులను సమన్వయం చేసుకొని అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. జీడీ నెల్లూరు నియోజకవర్గానికి కావలసిన మరింత అభివృద్ధికి ముఖ్యమంత్రితో చర్చించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## మల్లేశ్వరస్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలు



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** మహాశివరాత్రి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చంద్రగిరిలోని శ్రీ శ్యామలాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవాలయములో బుధవారం ఉదయం 3 గం"లకు స్వామివారికిఆలయ ప్రధాన అర్చకులుశైవాగమపండితులుడాక్టర్ఆర్. శివకుమార్ శర్మ ఆధ్వర్యంలోరుద్రాభిషేకము నిర్వహించి, పట్టు వస్త్రములు కట్టి, సువాసనలుగొలుపే పుష్పాలతో సింగారించి, ధూప, దీప, నైవేద్య ,కర్పూర హారతులు ఇచ్చి భక్తులకు దర్శన ఏర్పాట్లు నిర్వహించారు. అనంతరం రుద్ర హోమము నిర్వహించారు. సాయంత్రం 6గం"లకుస్వామి అమ్మవార్లను చంద్రగిరి పురవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు కర్పూర హారతులు ఇచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాలకు ఉభయ దారులుగా మహంకాళిబాల సుబ్రహ్మణ్యంఆచారివ్యవహరించిరి. అనంతరం ఆలయ అధ్యక్షులు మొక్కల వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రాత్రి 9 గం"లకుశతరుద్రాభిషేకము నిర్వహిస్తారని, ఆలయంలో భజనలుచేస్తున్న భజన బృందం వారికితేనీరు మరియు పండ్లు పంపిణీనీ జగదీష్ ప్రసాద్, ఓంకార్ భరత్ రాజ్ వారిచే మహన్యాస పూర్వక శత రుద్రాభిషేకం నిర్వహించబడునని తెలిపారు. అనంతరం రాత్రి 12 గం"లకులింగోద్భవ అభిషేకం నిర్వహించారు.

## శివాలయాల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హర్షిత్ రెడ్డి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ తుడా చైర్మన్ మోహిత్ రెడ్డి, హరిషిత్‌కు బొప్పరాజుపల్లి బుగ్గ మల్లేశ్వర స్వామి దేవాలయం.మరియు రేఖలచేను సమీపంలోని జన్మస్థల శివాలయం, గంగిరెడ్డిపల్లి సమీపంలోని వీరబ్రహ్మేంద్ర స్వామికి రాయల్ చెరువు కట్ట కింద వెలసి ఉన్న భవాని శంకరునికి సారి సమర్పించి పట్టు వస్త్రాలు అందజేశారు. వారికి ఆలయ కమిటీ సాధారస్వాగతం పలికి స్వామివారిదర్శనం భాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ ఏవి బ్రహ్మానందరెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు ఢిల్లీ రాణి, తాతి రెడ్డి వెంకట రెడ్డి , అనుప్పల్లి పంచాయితీ సర్పంచ్ గోవర్ధన్ యాదవ్, వైస్ ఎంపీపీ లావణ్య చంద్రబాబు, అనుప్పల్లి వైఎస్ఆర్సిపి యువ నాయకులు నిరంజన్ రెడ్డి, బాబు రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్ యాదవ్, వైయస్సార్ సిపి నాయకులు ఇరగం రెడ్డి, శంకర్ రెడ్డి, వెంకటేష్, మునిరత్నం, చిరంజీవి నాయుడు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో ప్రతి అమావాస్యకు ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9:30 గంటల వరకు అభిషేకం ప్రత్యేక పూజలు గురించి చెప్పే కార్యక్రమాన్ని పాలాభిషేకం నిర్వహించడం జరుగుద్దని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

## ఘనంగా మహాశివరాత్రి మహోత్సవం

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ప్రతి సంవత్సరం జరుగుతున్నట్లుగానే ఈ సంవత్సరం కూడా బుధవారం పెద్దపంజాణి మండలములో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. పండుగను పురస్కరించుకొని మండలంలోని కొగిలేరు సమీపంలో గల జలకంటేశ్వర శివాలయంలో ప్రత్యేక పూజలు జరిపి శివకోటి నిర్వహించారు.ఆలయం శివనామస్మరణతో మార్మోగింది. దర్శనానికి విచ్చేసిన భక్తులకు దాతలు అన్నదానం నిర్వహించి, తీర్థ ప్రసాదాలను పంపిణి చేశారు.

## శివాలయాల్లో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**తడ, మేజర్‌న్యూస్:** మండలంలోని శైవ క్షేత్రాలు అయినటువంటి బోడి లింగాలపాడు గ్రామం వద్ద ఉన్న శ్రీశ్రీశ్రీ భువనేశ్వరి దేవి సమేత భువనేశ్వర ఆలయం, మాంబట్టు గ్రామంలో ఉన్న శ్రీ శ్రీశ్రీ గంగా అన్నపూర్ణేశ్వరి దేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం మరియు వాటంబేడు గ్రామంలో ఉన్న శివాలయంలో మహాశివరాత్రి మహోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయా ఆలయాల్లో ఉన్న శివలింగాలకు అభిషేకాలు నిర్వహించి గోపూజ, గణపతి హోమంలో నిర్వహించారు అనంతరం స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. దీంతో గ్రామాల్లో ఉన్న శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు తగు ఏర్పాటు చేశారు దీంతో భక్తులు మొదటి రోజు గ్రామాల్లో ప్రశాంతంగా స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.







## సూళ్లూరుపేటలో ఘనంగా మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో వెలసి ఉన్న శ్రీ గంగా పార్వతి సామెత త్రినేత్ర సంభూతుడైన శ్రీ నాగేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న మహా శివరాత్రి బ్రమ్మోత్సవాలలో భాగంగా గురువారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామి వారికి అరుణోదయాభిషేకంను అంగరంగ వైభవముగా నిర్వహించారు, ముందుగా పాలు, నూనె, తేనే, పంచామృతంతో అలాగే పంచదార ,పలు రకాల పండ్ల రసాలతో స్వామి వారికి అభిషేకాలు చేశారు,అనంతరం ప్రత్యేక అలంకారం చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు తెల్లవారుజాము నుండి ఆలయం వద్ద బారులు తీరి స్వామి వారిని దర్శించుకున్నారు,భక్తులకు ఆలయ చైర్మన్ ముప్పాళ్ళ శ్రీ హరి రెడ్డి, శ్రీ చెంగాళ్ళమ్మ ఆలయ మాజీ చైర్మన్ ముప్పాళ్ళ వెంకటేశ్వర్ రెడ్డి, భక్తులకు మజ్జిగ కార్యక్రమం చేపట్టారు. అరుణోదయాభిషేకం వేడుకల్లో ఉత్సవ కమిటీ చైర్మెన్ ముప్పాళ్ళ శ్రీహరి రెడ్డి దంపతులతో పాటు, కమిటీ సభ్యులు తాడిపర్తి ఆదినారాయణ రెడ్డి, నలజాం రాము,మాటిరెడ్డి సాయి కిరణ్,చెన్నం శ్రీనివాసులు,పట్టుపల్లి రాజశేఖర్, మాముదూరు శాంతి ,సూళ్లూరుపేట



పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆకుతోట రమేష్ ,మాముదూరు దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శివనామ స్మరణలతో మార్మోగిన శివాలయాలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం మండలంలోని శివాలయాలు శివనామ స్మరణతో మారుమోగాయి. మండలంలోని డిఆర్ఎన్ కండ్రిగ గ్రామ సమీపం అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండమల్లేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ఎకువ జామున



ధ్వజారోహణముతో కార్యక్రమం మొదలైంది. అర్చనలు, పూజలతో భక్తులు ఉదయం నుండి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో వెదురుకుప్పం పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. కోలాట, భజన బృందాలతో భక్తులను అలరింప చేశారు. అదేవిధంగా చవట గుంట గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ ఆవుదేవర నందీశ్వరాలయంలో శివరాత్రి పర్వదినాన్ని అత్యంత వైభవంగా జరుపుకున్నారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. ముత్తాలంలోని మరకతవల్లి సమేత స్వయంభు సిద్దేశ్వరాలయం, తిరుమలయ్య పల్లి లోని బండెమ్మ కొమరెద్దయ్య సమేత ఆవుదేవర నందీశ్వరాలయం, కమ్మ కండ్రిగ లోని శ్రీశ్రీశ్రీ స్వయంభు, సిద్దేశ్వరాలయం భక్తులతో కిటకిటలాడాయి. ప్రతి గ్రామంలోని శివాలయాల్లో భక్తులు పూజలు చేసి తమ భక్తిని చాటుకున్నారు. సి ఆర్ కండ్రిక లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. దేవర ఎద్దు ఊరేగింపుతో రాగా హారతులు ఇచ్చి దీవెనలను పొందారు. రాత్రులందు వీధి నాటకాలు, భజన కార్యక్రమాలు నిర్వహించడంతో భక్తులు జాగారం చేశారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని శివాలయాలన్ని భక్తులతో కిటకిట లాడాయి మండలంలోని మృత్యుంజయశ్వర స్వామి ఆలయం చిన్న కొండా మరి కాశీ విశ్వే శ్వర స్వామి ఆలయం లద్దిగం నీలకంఠేశ్వర స్వామి ఆలయం పుదిపట్ల పంచలింగేశ్వర స్వామి ఆలయం వైష్ణవి దేవి అర్ధనారీశ్వరి అలంకారం తదితర గ్రామాల్లోని శివాలయాలన్నీ మహాశివరాత్రిని పురస్కరించుకొని భక్తులతో నిండిపోయాయి. ఈ సందర్భంగా ఆలయాలు వివిధ పుష్పాల అలం కరణలతో కన్నుల విందు చేశాయి రాత్రి సమయంలో పలు రకాల జాముల అర్చనలతో అభిషేకాలతో ఆయా ప్రాంతాలన్నీ శివనా మస్మరణతో దద్దరిల్లాయి.

**చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు :** మండలంలోని ఏ కొత్తకోటలో గల చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ నిర్మాణ దాత పురాతన ఆలయాల పునర్నిర్మాణ కర్త ఎస్.కె వెంకటరమణారెడ్డి ఆయన సతీమణి రతీ దేవి రమణారెడ్డిల ఆధ్వర్యంలో ఆలయంలో విశేష పూజలు హోమాలు నిర్వహించారు ముఖ్యంగా ఆలయం ముందు నిర్వహించిన శివకోటి భక్తులను అలరించింది. ఈ సందర్భంగా భక్తులందరూ తరలివచ్చి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు.





## విద్యుత్ సంస్థలో ప్రమాదం బారిన పడితే.. వైద్యం చేయించుకోలేని పరిస్థితి

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** విద్యుత్ సంస్థలో పనిచేసే కాంట్రాక్ట్/ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు దురదృష్టవశాత్తు ప్రమాదభారిన పడితే,ఆ కాలిన గాయాలతో ఆసుపత్రిలో వైద్యం చేయించుకోలేని దీనస్థితిలో ఉన్నారని,వీరి బతుకులు ఇంతేనా?ఇక మారవా అని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపిఇసి ఇఎ-3045) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ..ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని అరగొండ సెక్షన్ 33/11 కెవి సబ్ స్టేషన్ లో కె.మురళి అనే కాంట్రాక్ట్ ఉద్యోగి విధుల్లో ఉండగా అగ్నిప్రమాదం జరగడం బాధాకరమన్నారు. సంస్థలో మూడు దశాబ్దాలుగా సేవలందిస్తున్న విద్యుత్ కార్మికులు విధి నిర్వహణలో మరమ్మతుల పనుల్లో భాగంగా ప్రమాదం బారిన పడితే.. కేవలం ఇన్సూరెన్స్ మాత్రమే ఉండడం, అది కూడా చనిపోయినా, లేకపోతే పూర్తి అంగవైకల్యం కలిగితే అప్పుడు వారి కుటుంబాలకు ఆ ఇన్సూరెన్స్ చెందుతుందని వాపోయారు.ప్రమాదం వారిని పడినప్పుడు కార్మికుడిని తక్షణమే మెరుగైన వైద్యం కోసం మంచి ఆసుపత్రిలో చేర్పాలని అధికారులను కోరారు.అధికారులేమో కాంట్రాక్టర్ ద్వారా కార్మికులకు ఇన్సూరెన్స్ ను చెల్లించమని చెప్పడం బాధాకరమన్నారు. మెరుగైన వైద్యం అందించాలంటే కార్మిక చట్టాలలో ఈఎస్ఐ ఆసుపత్రిలో మాత్రమే చూపించుకోవాలని చెప్పడం సబబు కాదన్నారు. కార్మికులకు రేషన్ కార్డు ఉండదు. తమకు ఎలాంటి హెల్త్ కార్డులు లేకపోవడం కడుసోచనీయమన్నారు. కాలిన గాయాలతో సంస్థలో ఉద్యోగాలు చేయలేక,ఇటు కుటుంబాన్ని పోషించలేని దైన్య స్థితిలో ఉద్యోగులు ఉండటం దౌర్భాగ్యం అన్నారు. విద్యుత్ సంస్థలో పనిచేసే కార్మికులకు, వృద్ధాప్యంలో ఉన్న వారి తల్లిదండ్రులకు, భార్యాబిడ్డలకు సరైన హెల్త్ కార్డును యాజమాన్యం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

# శేష వాహనంపై శ్రీకాళహస్తీశ్వర స్వామి, అమ్మవార్లు గ్రామోత్సవం



(మొదటిపేజీ తరువాయి)

దీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం స్వామి అమ్మవార్ల గ్రామోత్సవాన్ని కనుల పండుగ నిర్వహించారు. వైభవంగా గోపూజ ఉత్సవంలి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మో త్సవాలు అత్యంత వైభవంగా భాగంగా మహా శివరాత్రి పర్వదినాన ఉదయం 3 గంటలకు గోపూజ కార్యక్రమం దేవస్థానం అర్చకులు వైభవంగా నిర్వహించారు. అనంతరం జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. శ్రీకాళహస్తి స్వామి వారి దేవస్థానంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇంద్ర విమానం వాహనాలపై స్వామి అమ్మవార్లు ఊగేరింపు బ్రహ్మోత్సవాల్లో మహాశివరాత్రి రోజున జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర వారు ఇంద్ర విమానం చప్పర వాహనంపై కొలువు తీర్చి విశేష పూజలు నిర్వహించి ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం స్వామి అమ్మవార్ల గ్రామోత్సవాన్ని కనుల పండుగ నిర్వహించారు.



# మొగిలీశ్వరుని సన్నిధిలో ఎస్పీ

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని బంగారు పాలెం మండలం లోని ప్రసిద్ధిగాంచిన మొగిలేశ్వర స్వామి ని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామీవారి ఆలయానికి విచ్చేసిన జిల్లా ఎస్పీని ఆలయ ఈఓ ముని రాజా, బంగారు పాలెం ఇన్స్పెక్టర్ శ్రీనివాసులుతో పాటు ఆలయ అర్చకులు పూలమాల వేసి స్వాగతం పలికారు. ఆలయం అర్చకులు వేద మంత్రాలతో విశేష పూజలు నిర్వ హించి ఆశీర్వదించారు. తదుపరి భక్తి శ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకొని ఆశ్శీసులు తీసుకున్న ఎస్పీ అన్నదాన కార్య క్రమంలో పాల్గొన్నారు.



అనంతరం బందో బస్త్ ఏర్పాట్లను ఆలయం పరిశర ప్రాంతాలను పరిశీలించిన ఎస్పీ భక్తుల కోసం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను తనికీ చేసారు. మహాశివరాత్రి పండుగ పురస్కరించుకొని ఆలయంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది కావున భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా విధులు నిర్వహించాలని, క్యూలైన్ల నిర్వహణను పక్కాగా ఉండాలని, భక్తులు వేచి ఉండే సమయంలో శాంతియుత వాతావర ణం ఉండేలా అన్ని ఏర్పాట్లు చేయాలని, అనవసర రద్దీ, తోపులాటలు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి ఇన్స్పెక్టర్ భాస్కర్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# కపిలేశ్వరాలయంలో వైభవంగా మహాశివరాత్రి వేడుకలు





అర్చకులు విశేషంగా భక్తులు పాల్గొన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

12 గంటల వరకు అర్చకులు స్నపన తిరుమంజనం నిర్వహించారు. శ్రీసోమస్కందమూర్తి, శ్రీ కామాక్షి దేవి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, పండ్లరసాలు, చందనంతో అభిషేకం చేశారు. స్వామి, అమ్మవార్లకు ఉపచారాలు నిర్వహించారు.

**ఫిబ్రవవరి 27న శివపార్వతుల కల్యాణం...** కామాక్షి సమేత కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి మరుసటి రోజైన గురువారం శివపార్వతుల కల్యాణమహోత్సవం జరుగనుంది. సాయంత్రం 6 నుండి రాత్రి 7 గంటల వరకు కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ దేవేంద్ర బాబు, ఏఈఓ సుబ్బరాజు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ







# నలుగురు ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్ట్

## 12 దుంగలతో సహా రెండు మోటారు సైకిళ్లు స్వాధీనం



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:**

నెల్లూరు జిల్లా రాపూరు మండలంలోని మార్లపూడి ఫారెస్టు పరిధిలో 12 ఎర్ర చందనం దుంగలు దాచి ఉంచడంతో, తిరుపతి ఎర్రచందనం టాస్క్‌ఫోర్సు పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. అక్కడ దాచి ఉంచిన 12 ఎర్రచందనం దుంగలతో పాటు రెండు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకుని, నలుగురు స్మగ్లర్లను అరెస్టు చేశారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్‌ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బా రాయుడు ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ జి.బాలిరెడ్డి మార్గ నిర్దేశకత్వంలో రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ ఆర్ఐ కృపానందకు చెందిన ఆర్ఎస్ఐ రాఘవేంద్ర టీమ్ స్థానిక ఎఫ్ఆర్ఓ మాన్యాద్రి, ఎఫ్బీఓ మహేష్‌తో కలసి మంగళవారం నుంచి నెల్లూరు జిల్లా ఫారెస్టు డివిజన్ పరిధిలో కూంబింగ్ చేపట్టారు. బుధవారం తెల్లవారు జామున రాపూరు మండలం గండూరు పల్లి సమీపంలో కొంత మంది వ్యక్తులు రెండు మోటారు సైకిళ్లతో నిలబడి ఉన్నారు.అనుమానం వచ్చిన టాస్క్ ఫోర్సు సిబ్బందికి వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేయగా,వారు పారిపోసాగారు. వారిని వెంబడించిన టాస్క్ ఫోర్సు సిబ్బంది నలుగురుని పట్టుకున్నారు. వారిని నెల్లూరు జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు.ఆ ప్రాంతంలో ఎర్రచందనం దుంగలు కనిపించాయి. అందులో 12 దుంగలు ఉన్నాయి. వాటిని స్వాధీనం చేసుకుని, నలుగురిని అరెస్టు చేశారు.వారిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. ఈ కేసును ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్ఓ డీఎస్పీ శ్రీనివాస రెడ్డి తెలిపారు. పారిపోయిన వారి కోసం గాలిస్తున్నట్లు చెప్పారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116